సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, జనవరి 5 : నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. పలువురి బాధితులకు సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ చెక్కులను ఎమ్మెల్యే విజ యుడు ఆదివారం పంపిణీ చేశారు. ఇటిక్యాల మండలం వావి లాల గ్రామానికి చెందిన తిమ్మప్పకి ఆప రేషన్ కోసం రూ.5లక్షల ఎల్వోసీని అందజేశారు. అయిజ మండలం యాపదిన్నె గ్రామానికి చెందిన బజారికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూ రైన రూ.57 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం బొంకూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు నూతన సంవత్సరం శుభాకాం క్షలు తెలిపారు.

పలువురికి పరామర్శ

ఉండవెల్లి మండలం మారమునగాల గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణరెడ్డి స తీమణి సత్యమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజ యుడు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అలాగే ఎర్రవల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన మీసాల సవారన్న భార్య బీసమ్మ, అదే గ్రామానికి చెందిన నర్సప్ప కుమారుడు గంగా ధర్ అనా రోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే వారి భౌతికకాయాలకు పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో సింగిల్ విండో అధ్య క్షుడు గజేందర్ రెడ్డి, ధనురెడ్డి, ప్రహ్లాద, లక్ష్మీనారాయణ, సాయి, మాజీ జెడ్పీటీసీ సుందర్ రాజు, రంగారెడ్డి, పర మేశ్వర్‌రెడ్డి, మద్దిలేటి, పాపన్న, రాజు, శివ బీఆర్ఎస్ నా యకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి, నాగరికత గొప్పవి

- ముగిసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన
- ఆకట్టుకున్న ప్రదర్శనలు

గద్వాల టౌన్, జనవరి 5 : భార తీయ సంస్కృతి, నాగరికత చాలా గొప్పవని వేదకాలం నాడే ప్రపం చంలోనే గొప్ప ఆవిష్కరణలే చేశామని విదేశీయులు మన ఆవిష్కర ణలను కాపీ కొట్టారని సైంటిస్ట్ జయా తీర్థరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా అనంతం ఫంక్షన్ హాల్‌లో ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమా వేశానికి ఆయనతో పాటు ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందన్నారు. సైన్స్ టెక్నాల జీ ఇస్రో ద్వారా ప్రపంచానికి చూపించామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలోను ఉన్నత మైన ప్రదర్శనలు ఇచ్చి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, మాజీ వైస్ చాన్సలర్ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ బాపన్న, ప్రధా నోపాధ్యా యుడు ఇమ్మానియోల్, ఎంఈవో శ్రీనివాసగౌ డ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు..

రెండో రోజు 207 ప్రదర్శనలు, 39 ఇన్‌స్పైర్ ప్రదర్శనలు ప్రదర్శించారు. మొత్తం ఏడు విభాగాల్లో 248 ప్రదర్శనలు ఇచ్చారు. వాటిలో 10ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యాయి. అలాగే టీచర్స్ ఎగ్జిబిషన్‌లో ప్రభుత్వం అభ్యసన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు రాష్ట్రస్థాయికి ఎంపిక య్యాడు.

ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థినులు

జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు

వడ్డేపల్లి, జనవరి 5 : మున్సిపాలిటీ కేంద్రంలోని శివశివాని పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కొంకల తులసీ రాఘవేంద్ర చిత్రలేఖనంలో మొదటి బహుమతి, సైన్స్ ఫెయిర్‌లో ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికే షన్‌లో మూడోస్థానంలో నిలిచాడు. వ్యాసర చన పోటీల్లో మొదటిస్థానంలో టి.శివ పదో తరగతిలో నిలిచారు. వీరికి ఎమ్మెల్యే కృష్ణమో హన్ రెడ్డి బహుమ తులు, ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. కరస్పాండెంట్ ఈశ్వరి, ఉపా ధ్యా యులు మధుకర్, ఓంప్రకాశ్, నాగలక్ష్మి, స్వప్న విద్యార్థులను అభినందించారు. సరస్వతీ పాఠశాల విద్యార్థులు జిల్లా సైన్స్ ఫైయిర్‌లో తమసత్తా చా టారు. వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎక్సిబిట్ విభాగంలో రెండోస్థానంలో రా జశ్రీ, చిత్రలేఖనంలో రెండోస్థానంలో గంగా నిషిత, వ్యాసరచన పోటీల్లో మూడోస్థానంలో నవీన్‌కుమార్ నిలిచారు. ప్రతిభ చాటిన వి ద్యార్థులను పాఠశాల యాజమాన్యం కరస్పాం డెంట్ మమత, హెచ్ ఎం రవి, ఉపా ధ్యా యులు గోవిందు, నవీన్, విజయ్ అభినందించారు.

ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న తులసీ రాఘవేంద్ర

రాష్ట్రస్థాయికి ఉత్తనూర్ విద్యార్థి ఎంపిక

అయిజ, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌కు అయిజ మండలం, ఉత్తనూర్ జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థి పవన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్ అంశంలో భాగంగా బడి తోటలో ఏర్పాటు చేసిన మొక్కల సమాచారాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి తెలుసు కోవడం అనే ప్రాజెక్టు ప్రదర్శించి, జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యాడు. ఏడో తరగతి చదు వుతున్న విద్యార్థి పవన్ మొక్కల సమాచారం సులభంగా తెలుసుకునే విధంగా క్యూఆర్ కోడ్‌ను అమలు చేసి, ఎంతో మంది సైన్స్ ఉపా ధ్యా యులతో ప్రశంసలు పొందడం తోపా టు మొదటి బహుమతి సాధించినట్లు జీహెచ్ఎం సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం సైన్స్ ఉపా ధ్యాయుడు ఎమ్మెల్యే కృష్ణమో హన్ రెడ్డి చేతుల మీదుగా మెమెం టో, ప్రశంసాపత్రం అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

చాగదోణ పాఠశాలకు ద్వితీయస్థానం

గట్టు, జనవరి 5 : జిల్లా కేంద్రం గద్వాలలో 4,5వ తేదీల్లో జరి గిన జిల్లాస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో చాగదోణ జెడ్పీ హైస్కూల్ రెండో స్థానం పొందిందని ఎంఈవో నల్లారెడ్డి తెలిపారు. సమీకృత , హరిత గృహ వ్యవసాయంలో భాగంగా నేచురల్ ఫార్మింగ్ సీనియర్ విభాగంలో ఈ స్థానం లభించిందన్నారు. ఈ సం దర్భంగా విద్యార్థి ఉపేంద్ర, గైడ్ టీచర్ జాహెద్, హెచ్ఎం మోహన్ రెడ్డిలను ఎంఈవో అభినందించారు.

ఆధునిక సాంకేతిక విద్యకు పెద్దపీట వేస్తాం

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

ఐఐటీ రామన్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలైన వారికి బహుమతులు అందజేస్తున్న చిన్నారెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 5 : ఆధునిక సాంకేతిక విద్యకు తెలంగా ణలో పెద్దపీట వేస్తామని ప్రణా ళిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు చిన్నారెడ్డి అన్నారు. రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వ హించిన ఐఐటీ టాలెంట్ టెస్ట్‌లో విజేత లైన వారికి ఆదివారం జిల్లా కేంద్రంలో బ హుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ప్రోత్సాహక బహుతులు ప్రదానం చేసి, శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి టా లెంట్ టెస్ట్‌లు నిర్వ హించడం అభినంద నీయమని, విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపడానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. అనంతరం ఐఐటీ రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ దేశీ రాములు యశ్వ మ్ ఆయన అభినందించారు. కార్య క్రమంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్య క్షుడు పలుస శంకర్ గౌడ్, డీసీఈబీ జిల్లా కార్యదర్శి సూరచంద్ర శేఖర్, మండల విద్యాశాఖా ధికారులు మద్దిలేటి, శ్రీనివా స్‌గౌడ్, ఏసీబీవో గణేశ్ కుమార్, స్వెక్ట ఐఐటీ కృష్ణ, ఉపా ధ్యాయ సంఘాల నాయకులు సురభి శ్రీనివాస్ రావు, మహిపాల్‌రెడ్డి, హరిప్రసాద్, శ్రీనివాస్, వ్యాఖ్యత బైరోజు చంద్ర శేఖర్, ఉపా ధ్యా యులు షఫీ, రాజేంద్రచారి, చిత్ర, మద్దిలేటి, ప్రవీణ్, భాస్కర్, విద్యాసంస్థల అధినేతలు పాల్గొన్నారు.

పఠనం మనిషిని పరిపూర్ణుడిని చేస్తుంది

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జనవరి 5 : పఠనం మని షిని పరి పూర్ణుడిని చేస్తుందని అందు కోసం అక్షరాన్ని నిర్మించి వారి జీవి తాల్లో వెలుగులు నింపిన ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిల్ అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి అన్నారు. ఆదివారం లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రప టానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బారీ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి విషయం పఠనం ద్వారానే ఏర్పడుతుందనే విషయం గ్రహించిన లూయిస్ బ్రెయిలీ స్వయంగా అంధుడు కావడంతో ప్రత్యేక విధానంలో చేతి వేళ్ల స్పర్శతో అక్షరాలను చదివే విధానాన్ని కనుగొని కోట్ల అంధులకు అక్షర జ్ఞానాన్ని అందించాడని తెలిపారు. ఆయన మార్గం నేడు ఎందరికో మార్గదర్శకమన్నారు.

రైతుల త్యాగాలు మరువలేనివి..

ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల త్యాగాలు ఎన్నటికి మరువ లేవని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గద్వాల మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన 46మంది రైతులకు సంబంధించి 67ఎకరాల భూములు లోయర్ జూరాల విద్యుదుత్పత్తి కేంద్రంలో కృష్ణమ్మ వరదలతో ముంపునకు గురి అయిందన్నారు. ప్రస్తుతం 23మంది రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1,95,23,960ను ఎమ్మెల్యే రైతులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ భూములను త్యాగం చేసి జెన్‌కో విద్యుదుత్పత్తికి సహకరించినందుకే నేడు ప్రజలకు నాణ్యా మైన విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు. భూములు కోల్పో యిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.7లక్షల పరిహారం అందించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

పాఠశాలలో పరిశుభ్రత

గట్టు, జనవరి 5 : మండలంలోని ఇందువాసిలో సమగ్ర గ్రామీణ అభివృద్ధిలో భాగంగా ఎల్‌టీఐ మైండ్ ట్రీ సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో పరి శుభ్రత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలు వురు విద్యార్థులతో కలిసి పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. కార్య క్రమంలో వెంకటేశ్వర్లు, లైవ్లీ హుడ్ అధికారి బిజ్జ పాల్గొన్నారు.

అ'పూర్వ' కలయిక

గద్వాలటౌన్, జనవరి 5 : 25 ఏండ్ల తర్వాత ఆనాటి విద్యార్థులు ఒక్కటయ్యారు. ఒకరిని ఒకరు ఆప్యా యంగా పలకరించుకున్నారు. ఆడారు..పాడారు... ఆనందంగా గడిపారు. నాటి మధురస్మ తులను చిలిపి తగాదాలను, బాగో గులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాలలో 1999-2000లో పదో తరగతి వరకు చదివిన వారు అదే పాఠశాలలో ఆదివారం కలుసుకుని 25వసం తాల వేడుకలను నిర్వ హించుకున్నారు. ముందుగా దివంగత ఉపాధ్యా యులు, మిత్రులకు నివాళులర్పించారు. అనంతరం భవి ష్యత్‌లో చేపట్టే సామాజిక కార్యక్రమాలపై చర్చించుకున్నారు. చిన్ననాటి స్నేహాన్ని ఎప్పటికి వీడరాదని, ఈ స్నేహం ఇలాగే కొనసాగాలని అందరు ప్రతిన భూనారు. అనంతరం పాఠశాలకు 30ఫ్యాన్లను వితరణ చేశారు. అలాగే ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు వెంక టేశ్వర్లు, కృష్ణయ్య, ప్రకాశ్‌రెడ్డి, అబ్రహం, వీరన్న, విజయ్, గణేశ్, మహేశ్ పాల్గొన్నారు.

అప్పటి ఉపాధ్యాయులతో 1999-2000బ్యాచ్ విద్యార్థులు

విద్యుదాఘాతంలో వ్యక్తి మృతి

ధరూరు, జనవరి 5 : బోరు మోటారు తీస్తున్న క్రమంలో విద్యుదా ఘాతంలో యువ రైతు మృతి చెందగా దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్ షుకూర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మండలంలోని దోర్నాల గ్రామానికి చెందిన బోయ పోలన్న (30) జనవరి4న బోరు రిపేర్ చేయ డానికి మన్నాపురం శివారులో ని గోవింద్ పొలానికి వెళ్లాడు. ట్రాక్టర్ సాయంతో బోరు మోటార్ పైకి తీస్తున్న క్రమంలో ట్రాక్టర్ జాకి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుదా ఘాతంతో పోలన్న మృతి చెందాడు. దీనిపై పోలన్న భార్య సంగీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మేకలసోంపల్లిలో దొంగతనం

- వారంలో రెండు ఇండ్లలో చోరీ

మల్దకల్, జనవరి 5 : మండలంలోని మేకలసోంపల్లిలో శనివారం ఓ ఇంట్లో దొంగతనం చోటు చేసుకున్న ఘటన చోటు చేసుకున్నది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుర్వ మాణిక్యమ్మ ఉదయం 10గం టలకు ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లింది. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూస్తే ఇంటి తాళం పగులగ్గొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా పెట్టెలో ఉన్న నగదును దోచుకెళ్లినట్లు గుర్తించినట్లు తెలిపారు. దొంగలు ఇంట్లో ఉన్న బీరువా తాళాన్ని విరగగొ ట్టడని ప్రయత్నించగా తాళం రాక పోవడంతో పక్కన్న ఉన్న పెట్టెకు ఉన్న తాళాన్ని విర గొట్టి దాంట్లో ఉన్న రూ.30వేలు నగదును అపహరించినట్లు తెలిపారు. ఈ విషయంపై మల్దకల్ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశామని కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే ఈనెల 2వ తేదీన గ్రామంలోని దాసరి ఆంజ నేయులు ఇంట్లో కూడా పగలు దొంగలు పడి ఇంట్లో ఉన్న 5 తులాల బంగారాన్ని చోరీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. దాసరి ఆంజ నేయులు ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకున్నట్లు ఏఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. గ్రామంలో వారంలో రెండు ఇండ్లలో దొంగలు చోరీకి పాల్పడడంతో గ్రామస్తులు భయాందళోనకు గురవుతున్నారు.

కండక్టర్ పైదాడి : కేసు నమోదు

మల్దకల్, జనవరి 5 : విధుల్లో ఉన్న ఆర్టీసీ బస్సు కండక్టర్‌పై శనివారం రాత్రి ఓ ప్రయా ణికుడు దాడి చేసిన ఘటన చోటు చేసుకున్నది. కండక్టర్ రామ్‌నాథ్ కథనం ప్రకారం టీఎస్ 33టీ 1666 నెంబర్ గల బస్సు శనివారం రాత్రి అయిజ నుంచి గద్వాలకు వస్తున్న సమయంలో వ్యక్తి బస్సు సీటులో నిద్రిస్తున్నా డన్నారు. నిద్రిస్తున్న ప్రయా ణికుని లేపి టికెట్ అడగ్గా రూ.500లు ఇచ్చి టికెట్ తీసుకున్నాడన్నారు. ఆ తర్వాత నన్ను నిద్ర లేపి టికెట్ అడు గుతావా అంటూ కండక్టర్ రామ్‌నాథ్‌పై దాడి చేసినట్లు తెలిపారు. తోటి ప్రయాణికులు వారిస్తున్న కూడా తనపై దాడి చేయడంతో మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో ప్రయా ణికుడుపై ఫిర్యాదు చేసినట్లు కండక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఏఎస్సై ఈశ్వరయ్యను వివరణ కోరగా కండక్టర్ ఫిర్యాదు మేరకు ప్రయా ణికుడిని గద్వాల పట్టణం హమాలీ కాలనీకి చెందిన రాజుగా గుర్తించామని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆరేపల్లి రాఘవేంద్రకు రాష్ట్రస్థాయి పురస్కారం

రాష్ట్రస్థాయి పురస్కారం అందుకున్న ఆరేపల్లి తెలుగు రాఘవేంద్ర

ఆత్మకూరు, జనవరి 5: తెలంగాణ రాబిన్‌హుడ్, ప్రజా వీరుడు, బహుజనుల గొంతుక పండుగ సాయన్న పేరు మీద ప్రతి ఏడాది అందించే రాష్ట్రస్థాయి సేవా పురస్కారం ఈ ఏడాది మండలంలోని ఆరేపల్లికి చెందిన తెలుగు రాఘవేంద్రకు దక్కింది. ఈ బేరకు నిర్వా హకులు ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని ప్రెస్‌క్ల బ్‌లో రాఘవేంద్ర ఈ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజ రై ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, శివ ముదిరాజ్, డాక్టర్ హేమలత, రాములు, జనార్దన్, పాండు తదితరుల రాఘవేంద్రకు పురస్కారాన్ని అందజేశారు. అదేవిధంగా మండ లానికి చెందిన తెలుగు తిరుమలేశ్‌కు సహితం సేవా పురస్కారం లభించింది. మండలానికి చెందిన ఇద్దరు కళాకారులకు పండుగ సాయన్న పురస్కారాలు లభించడంపై మండల నాయకులు, అధికారులు హర్షం ప్రకటించారు.

ప్రభుత్వం హమాలీలను చర్చలకు ఆహ్వానించాలి

అయిజ, జనవరి 5 : సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు డిమాండ్ల పరిష్కారం కోసం ఐదు రోజులుగా నిరవ ధిక సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు ఆహ్వానించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంక టస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్ట ణంలోని సీఐటీయూ కార్యాలయంలో హమాలీ కార్మికులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతి థిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పౌరసర ఫరా శాఖలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కొత్త రేట్ల ప్రకారం ఏరియర్స్ విడదల చేయడం తోపాటు క్వింటాకు రూ. 29రేట్లను అమలు చేసేందుకు జీవో విడుదల చేయకుండా కా లయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. కార్మిక సంఘాలతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సవిల్ సప్లయ్ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుండటంతో సోమవారం కలెక్టరేట్ల ముట్టడి కార్య క్రమం చేప ట్టనున్నట్లు హెచ్చరించారు. కలెక్టరేట్ల ముట్టడికి కార్మికులు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కార్మికులకు ఆయన పిలు పునిచ్చారు. సమా వేశంలో మండల కన్వీనర్ ఈశ్వర్, శ్రీనివాసులు, పెద్దరా ముడు, నాగరాజు, భీమన్న, వీరేశ్, తిరుమల్, లక్ష్మన్న, నర్సింహులు పాల్గొన్నా రు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

అయిజ, జనవరి 5 : సర్కారుతో కుదిరిన ఒప్పందం ప్రకారం తక్షణమే కూలీ రేట్లు పెంచాలని డిమాండ్లతో సవిల్ సప్లయ్ హమాలీ కార్మికుల నిరవ ధిక సమ్మె కొనసాగుతోంది. అయిజ పట్టణంలోని సివిల్ సప్లయ్ గోదాం వద్ద సివిల్ సప్లయ్ ఎంఎల్ఎస్ పాయిం ట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె ఆదివారం ఐదో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు సవారి మాట్లాడుతూ 2024 - 25 ఎగుమతి, దిగుమతి పెంపు కోసం 2024, అక్టో బర్ 3న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పెరి గిన రేట్లు పెంచాల్సిన ప్రభుత్వం కాల యాపన చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఏరియర్స్‌ను విడుదల చేయక పోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఏరియర్స్‌ను హమా లీలకు విడుదల చేయాలన్నారు. పెంచిన రేట్ల ప్రకారం క్వింటాకు రూ. 29 చెల్లించాలన్నారు. కార్మికులు, స్వీపర్లకు ఆరోగ్య బీమా రూ. 10 లక్ష లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 1 నుంచి డిమాండ్లను పరిష్కరించాలని వారం రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని శోచనీయమన్నారు. ప్రభుత్వం ఒప్పందం మేరకు పెంచిన రేట్లతో కూలీలు ఇవ్వక పోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భీమన్న, తిరుమలేశ్, ఉప్పరి వీరేష్, మౌల, వీరేశ్, తిమ్మప్ప, మునీంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అయిజ : సివిల్ సప్లయ్ గోదాం వద్ద నిరసన సమ్మెలో పాల్గొన్న సీఐటీయూ కార్మికులు

క్యాలెండర్ ఆవిష్కరణ

వడ్డేపల్లి, జనవరి 5 : మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవీ కన్యకాపర మేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన నియోజక స్థాయి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కర్నూల్ ఎంపీ బస్తీపాటి నాగరాజు ముఖ్య అతి థిగా హాజరై మాదాసి కుర్వ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ నాయకులు కోరిన విధంగానే తెలంగా ణలోని నడిగడ్డ ప్రాంతానికి చెందిన వారికి కర్నూల్‌లోని దవాఖానల్లో ఆరోగ్యశ్రీ వర్తింప జేయడానికి ప్రయత్నిస్తామని, కర్నూల్ డిపో బస్సులు కర్నూల్-గద్వాలకు కొత్తగా పెంచేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మాదాసి, మాదారి కుర్వ సంఘం ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు రాజ్యాంగంలో పొందుపర్చిన విధంగానే ఇవ్వాలని కోరు తున్నామని, ఈ విషయాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసు కెళ్తానన్నారు. ఐక్యంగా ఉండి హక్కులను సాధిం చుకుందామని, రాజకీయంగా మన సత్తా రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చూపించాలని ఆయన పిలు పునిచ్చారు. కార్యక్రమంలో మాదాసి కుర్వ సంఘం నాయకులు పెద్ద కుర్వ సోమన్న, పెద్ద కుర్వ మల్లికార్జున్, నాగర్ దొడ్డి వెంకట్రా ముడు, రామాపురం కృష్ణ, సంకాపురం రాముడు, తిరుమలేశ్, రాముడు, పల్లయ్య, జయన్న, ఠాగూర్ కృష్ణ, విష్ణు, ఈదన్న, ఆంజ నేయులు, వెంకట్రా ముడు, భీముడు పాల్గొన్నారు.

మాదాసి కుర్వసంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కర్నూల్ ఎంపీ బస్తీపాటి నాగరాజు

సమస్యల సాధనకు ఉద్యమించాలి

తెల్లరాళ్లపల్లిలో సీపీఎం నిరసన దీక్షను ప్రారంభిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు

పాన్‌గల్, జనవరి 5 : గ్రామాల్లో నెల కొన్న సమస్యల సాధన కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్య దర్శి పుట్ట ఆంజ నేయులు పిలు పిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని తెల్లరాళ్లపల్లి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరా హార దీక్షను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రూ.2ల క్షల రుణమాఫీ, మహి ళలకు వడ్డీలేని రుణాలు, ఉపా ధిహామీ పథకాన్ని పకడ్బందీగా అమలుపర్చాలని డిమాండ్ చేశారు. అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన వివరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్, నాయకులు జంబులయ్య, కృష్ణయ్య, సాయిలు, భీమయ్య, భగవంతు, నాగయ్య, లక్ష్మీదేవమ్మ, రాములు పాల్గొన్నారు.

ఆలయ పునః నిర్మా ణానికి విరాళం

జెడ్పీ సెంటర్, జన వరి 5 : గద్వా లలోని నల్ల కుంట లోని భ్రమ రాంబ ఆలయ పునః నిర్మాణా నికి బీఆ ర్ఎస్ నాయకులు బాసు హను మంతు నాయుడు విరాళం అంద జేశారు. ఈ మేరకు ఆయన నివా సంలో ఆలయ కమిటీ సభ్యు లకు రూ.25వేల నగ దును ఆది వారం అంద జేశారు. ఈ సందర్భంగా హను మంతు నాయు డికి వారు కృతజ్ఞతలు తెలి పారు.

శాంతి భద్రతల పరి రక్షణకు కృషి

- డీ ఎస్పీ మొగి లయ్య



డీఎస్పీ బాధ్యతలు స్వీకరిస్తున్న మొగిలయ్య

గద్వాల అర్బన్, జన వరి 5 : శాంతి భద్ర తల పరి రక్షణ కోసం కృషి చేస్తా నని డీఎస్పీ మొగి లయ్య పేర్కొ న్నారు. గద్వాల డీఎ స్పీగా విధులు నిర్వర్తిస్తున్న సత్య నారాయణ హైద రాబాద్‌కు బది లీయ్యారు. ఆయన స్థానంలో హైద రాబా ద్‌లోని గాంధీ నగర్ ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న మొగిలయ్య గద్వాల డీఎ స్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. ఆది వారం ఆయన గద్వాల నూతన డీఎస్పీగా బాధ్య తలు స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్ర తల విష యంలో పకడ్బందీ చర్యలు తీసు కుంటా మన్నారు. ఫిర్యా దుదారులకు అందు బాటులో ఉంటూ వారి సమస్య పరిష్కా రానికి చొరవ చూపుతా మన్నారు. ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం, మట్టి తది తర విషయాలపై కఠి నంగా చర్యలు తీసు కుం టామన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

వనపర్తి టౌన్, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని భగవాన్ సత్యసాయి బాబా మందిరంలో ఆదివారం సత్యసా యి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని నిర్వా హకులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్యం చేయించుకున్న వారిలో 54మందికి ఉచితంగా అద్దాలు అంద జేశారని, 24 మందికి కంటి ఆపరేషన్ అవసర మైనట్లు గుర్తించినట్లు తెలిపారు. వారందరికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలిపారు. అదేవిధంగా హోమియోపతి వైద్య శిబిరం ప్రతి ఆదివారం, గురువారం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో వైద్య సిబ్బంది, ఆలయ నిర్వా హకులు పాల్గొన్నారు.



శిబిరంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

దళితులపై దాడులను అరికట్టాలి



బోయలగూడెంలో దళితులతో కలిసి మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రకాశ్

గట్టు, జనవరి 5 : దళితులపై దాడులను అరికట్టాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రకాశ్ డిమాండ్ చేశారు. మండలంలోని బోయలగూడెంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ గ్రామంలో దళితులు రమేశ్, ప్రభాకర్, తిమ్మప్పలను అదే గ్రామానికి చెం దిన ఓ సామా జిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యులు అకార ణంగా దాడిచేశారన్నారు. ఈ విషయమై పోలీ సులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరో పించారు. జిల్లాలో రోజురోజుకూ దళితులపై దాడులు ఎక్కువవుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకుని వాటిని ఆపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన ఎంఈవో

ధరూరు, జన వరి 5 : విద్యార్థు లకు భోజ నానికి వాడే సరు కులు నాణ్యా మ తుగా ఉండా లని ఎంఈవో రవీం ద్ర బాబు అన్నారు. మండ లకేం ద్రం లోని కేజీబీ వీని ఆది వారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థు లకు వండిన భోజ నాన్ని పరి శీలిం చారు. అదే విధంగా స్టోర్ రూమ్ లోని సరు కులను పరిశీ లించి, విద్యార్థు లకు సరు కుల నాణ్యా తను ఎలా గుర్తిం చాలో వివ రిం చారు. విద్యార్థులు భోజనం చేసే వరకు అక్కడే ఉండి, భోజనం ఎలా ఉందని విద్యార్థు లను అడిగి తెలు సుకున్నారు. కార్యక్ర మంలో విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

కేజీబీవీలో సరుకుల నాణ్యతను ఎలా గుర్తించాలో విద్యార్థికి వివరిస్తున్న ఎంఈవో రవీంద్రబాబు